ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక
సోమవారం19
డిసెంబర్ 2022

'మిసెస్ వరల్డ్ 2022'గా

## సర్గం కౌశల్..

### 21 ఏళ్ల తర్వాత భారత్‌కు కిరీటం




వివరాలు 2 లో..

మీ అందరూ కోరుకుంటే

# నేను సీఎం అవుతా..

తప్పుచేస్తే నా కాలర్ పట్టుకోండి.
నన్నుపీకేస్తే మళ్లీ మొలుస్తా..
తొక్కేస్తే మళ్లీ లేస్తా..
వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుంది..
అంబటిది శవంమీద పేలాలు
ఏరుకునే మనస్తత్వం
పవన్ కల్యాణ్



సత్తెనపల్లిలో జనసేన అధినేత పవన్ కల్యాన్ బహిరంగసభ నిర్వహించారు. మీ అందరి గుండెచప్పుడు బలంగా ఉంటే తాను సీఎం అవుతానని చెప్పారు పవన్ కల్యాణ్.మీ అందరూ కోరుకుంటే తాను ముఖ్యమంత్రి అయి తీరుతానన్నారు.వైసీపీ ఓటు చీలనివ్వను.. దానికి కట్టుబడి ఉన్నా..అన్నారు. ఏ పార్టీకో అమ్ముడు పోయే ఖర్మ తనకి పట్టలేదన్నారు పవన్ కల్యాణ్.పెన్షన్ డబ్బులు కాజేసే నీచత్వం తనకి లేదన్నారు.తాను తప్పుచేస్తే తన చొక్కా పట్టుకుని అడగమని తెలిపారు పవన్.తనని నమ్మమని చెప్పారు..వారాహితో రోడ్లపై తిరుగతానని చెప్పారు.నన్నుపీకేస్తే మళ్లీ మొలుస్తా.. తొక్కేస్తే మళ్లీ లేస్తానని పవర్ స్టార్..జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందని అన్నారు. వైసీపీ రాకుండా చూసుకునే బాధ్యత మాది అని తెలిపారు.సత్తెనపల్లిలో పవన్ కల్యాన్ బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ%శా%వై సీపీ వాళ్లు పనికిమాలిన యవ్వారాలు చేస్తున్నారని మండిపడ్డారు జనసేనాని. ఏపీ సర్కార్ చిల్లరవేషాలు వేస్తోంది. వారానికిఒకసారివస్తేనేతట్టుకోలేకపోతున్నారనిఅన్నారు.అంబటిది శవంమీద పేలాలు ఏరుకునే మనస్తత్వం అన్నారు.నేను ఎప్పుడు మాట్లాడినా నన్ను తిట్టడానికి వైసీపీ గాడిదలు బయటికి వస్తాయని మండిపడ్డారు.

## అందుకే రాజీనామా చేశా:

కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క

వివరాలు 2 లో..



## నిద్ర, ఆకలి లేని 'సూపర్ సోల్జర్'పై చైనా దృష్టి.. ఆ టెక్నాలజీయే కారణమా..?

వివరాలు 2 లో..



## మోదీజీ.. ఇదేం పని?

**న్యూఢిల్లీ:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి మధ్యవర్తిత్వం చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటు మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాదాన్ని మాత్రం విస్మరిస్తున్నారని శివసేన ) నేత సంజయ్ రౌత్ (%ఖుఅయిుఎ ఞఛ్%) అన్నారు. ఇది మంచి రాజకీయ నాయకుడి లక్షణం కాదని పార్టీ పత్రిక 'సామ్నా' సంపాదకీయంలో ఆదివారం వ్యాసం రాశారు.మహారాష్ట్ర-కర్ణాటక మధ్య సరిహద్దుల వివాదం మానవత్వం కోసం జరుగుతున్న పోరాటంగా చూడాలని, ప్రజలు-రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పోరాటంగా చూడరాదని రౌత్ అన్నారు. కనీసం హెూం మంత్రి అమిత్‌షానైనా ఈ సమస్య పరిష్కారానికి చొరవచూపడం మంచిదైందని అన్నారు. కేంద్ర

వివరాలు 2 లో..

చైనాను శిక్షించడానికి బదులు

## రివార్డులా?



వివరాలు 2 లో..


భారత నావికాదళంలోకిజలప్రవేశం చేసిన..

## ఐఎన్ ఎస్ మొర్ముగోవా యుద్ధనౌక



ఐఎన్ఎస్ మొర్ముగోవా యుద్ధనౌక భారత నావికాదళంలోకి ఆదివారంనాడు ప్రవేశించింది. ఇండియన్ నేవీ అంతర్గత సంస్థ అయిన వార్ షిప్ డిజైన్ బ్యూరో చేత ఈ నౌక డిజైన్ చేశారు. మజాగాన్ డాక్‌షిప్ బిల్డర్స్ చేత ఈ నౌకను నిర్మించారు. ఈ నౌకను స్వదేశీ ఉక్కు డీఎంఆర్ 249 ఏ ఉపయోగించి తయారు చేశారు. ఐఎన్ఎస్ మొర్ముగోవా యుద్ధనౌకను నేడు జల ప్రవేశం చేసింది.ముంబైలో జరిగిన కార్యక్రమంలో ఈ యుద్ధనౌక జలప్రవేశం చేసిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఐఎన్ఎస్ మొర్ముగోవా యుద్ధనౌక రెండవ స్టెల్త్ గైడెడ్ క్షిపణి విధ్వంసక నౌక. గత ఏడాది నవంబర్ 21న ఐఎన్ఎస్ విశాఖపట్టణం జల ప్రవేశం చేసింది. గోవా రాష్ట్రానికి చెందిన మొర్ముగోవా పేరును ఈ నౌకను పెట్టారు..ఈ నౌక 163 మమీటర్ల పొడవు, 17 మీటర్ల వెడల్పు కలిగి ఉంటుంది. 7,400 టన్నుల బరువును ఈ నౌక మోసుకెళ్లనుంది. ఈ నౌక వేగం 30 నాట్స్ గా అధికారులు చెబుతున్నారు.

## రైతులకు శుభవార్త.. డిసెంబర్ 28 నుంచి ఖాతాల్లోకి రైతుబంధు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు శుభవార్త వినిపించింది. యాసంగి పంట కాలానికి అందించే పంట పెట్టుబడి రైతుబంధు నిధులను డిసెంబర్ 28 నుంచి విడుదల చేయడం ప్రారంభించాలని, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావును సీఎం కేసిఆర్ ఆదేశించారు. రైతు బంధు నిధులు, ఎప్పటిలాగే ఒక ఎకరం నుంచి ప్రారంభమై సంక్రాంతి కల్లా రైతులందరి ఖాతాల్లో జమ కానున్నాయి. ఇందుకోసం గాను రూ. 7,600 కోట్లను, రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయనున్నది.

## ‘మిసెస్ వరల్డ్ 2022’గా సర్గం కౌశల్..



**న్యూఢిల్లీ/లాస్‌వెగాస్:** అంతర్జాతీయ అందాల పోటీ ‘మిసెస్ వరల్డ్ 2022’లో భారతీయ అందం మరోసారి మెరిసింది. ఇండియా తరపున ప్రాతినిధ్యం వహించిన మిసెస్ సర్గం కౌశల్‌ను మిసెస్ వరల్డ్-2022 కిరీటం వరించింది. అమెరికాలోని లాస్‌వెగాస్ వేదికగా నిర్వహించిన గాలా ఈవెంట్‌లో ఆమె విజేతగా నిలిచింది. 63 దేశాలకు చెందిన పోటీదారులను ఎదుర్కొని విన్నర్‌గా నిలిచింది. దీంతో 21 ఏళ్ల తర్వాత భారత్‌కు మిసెస్ వరల్డ్ కిరీటం దక్కినట్టయ్యింది. మిసెస్ అందాల పోటీలో అత్యుత్తమ గెలుపును సొంతం చేసుకున్న సర్గం కౌశల్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. సుదీర్ఘకాల నిరీక్షణ ముగిసిందని వ్యాఖ్యానించింది. 21 ఏళ్ల తర్వాత మిసెస్ వరల్డ్ కిరీటాన్ని భారత్ పొందిందని సంతోషం వ్యక్తం చేసింది.

## అందుకే రాజీనామా చేశా: కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క



**హైదరాబాద్:** పార్టీకి ఇబ్బందులు రావద్దని రాజీనామా చేశామని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఉపఎన్నికల్లో ప్రచారం చేయనివారు కూడా మాట్లాడితే ఎలా? అని ఆమె ప్రశ్నించారు. ఏ పదవి లేకున్నా కాంగ్రెస్ బలోపేతం కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలకు కట్టుబడి ఉంటామన్నారు. కాగా కాంగ్రెస్ కమిటీ పదవులకు వలస నేతలు రాజీనామాలు చేశారు. సీనియర్ల ప్రచారంపై వలస నేతల అసంతృప్తి వ్యక్తపరుస్తూ రాజీనామాలు చేశారు. కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మాణిక్కం ఠాగూర్ కు రాజీనామా లేఖలు పంపారు. కాంగ్రెస్ నేతలు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే సీతక్క, విజయ రామారావు, చారగొండి, వెంకటేష్, ఎర్ర శేఖర్ సహా 13 మంది రాజీనామా చేశారు.

## మోదీజీ..ఇది మంచి రాజకీయనేత లక్షణం కాదు..!



**న్యూఢిల్లీ:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి మధ్యవర్తిత్వం చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటు మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాదాన్ని మాత్రం విస్మరిస్తున్నారని శివసేన ) నేత సంజయ్ రౌత్ అన్నారు. ఇది మంచి రాజకీయ నాయకుడి లక్షణం కాదని పార్టీ పత్రిక ‘సామ్నా’ సంపాదకీయంలో ఆదివారం వ్యాసం రాశారు.మహారాష్ట్ర-కర్ణాటక మధ్య సరిహద్దుల వివాదం మానవత్వం కోసం జరుగుతున్న పోరాటంగా చూడాలని, ప్రజలు-రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పోరాటంగా చూడరాదని రౌత్ అన్నారు. కనీసం హోం మంత్రి అమిత్‌షానైనా ఈ సమస్య పరిష్కారానికి చొరవచూపడం మంచిదైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తటస్థ వైఖరిని తీసుకుంటోందా అనేదే ఇప్పుడు ప్రశ్నార్థకమవుతోందన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు పరిష్కరించకుంటే, న్యాయం కోసం ఎవరిని అశ్రయించాలని ఆయన ప్రశ్నించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సమయంలో బెళగావి, ఆ చుట్టుపక్కల మరాఠా మాట్లాడే గ్రామాలను అక్కడి ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా కర్ణాటకలో కలిపేశారని రౌత్ అన్నారు. అక్కడి ప్రజల పోరాటాన్ని బలవంతంగా అణిచివేయలేరని చెప్పారు. సరిహద్దు సమస్య పరిష్కారానికి పార్లమెంటు ఒక పరిష్కారం సూచించాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.కర్ణాటక ముఖ్యమంత్రి ఎస్ఎం బొమ్మై మహారాష్ట్రకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రకటనలు చేయడానికి బదులు బెళగవిలోని మరాఠా మాట్లడే ప్రజల నేతలు, సంస్థలతో చర్చలు జరపాలని రౌత్ సూచించారు. మహారాష్ట్ర ప్రాంతాల విషయంలో బొమ్మై గట్టిగా వాదిస్తుంటే మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వాదన మాత్రం బలహీనంగా ఉందనే విషయం చాలా స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. ఈ అంశంపై ఇద్దరు సీఎంలతో అమిత్‌షా జరిపిన సమావేశంలో యథాతథ పరిస్థితి కొనసాగించాలని నిర్ణయించారని రౌత్ చెప్పారు

## నిద్ర, ఆకలి లేని ‘సూపర్ సోల్జర్’పై చైనా దృష్టి.. ఆ

# టెక్నాలజీయే కారణమా..?

2012.. ఫ్రాన్స్.. ఇద్దరు మహిళా శాస్త్రవేత్తలు.. ఇమ్మాన్యుయేల్ షార్పీ, జెన్నిఫర్ డౌద్నా.. తాము కనిపెట్టిన కొత్త సాంకేతికతను పరిచయం చేశారు. ఈ టెక్నాలజీ పేరు ‘క్రిస్పర్’. ఈ టెక్నాలజీతో మానవుడి డీఎన్‌ఏను మార్చడం ద్వారా కోరుకున్న బిడ్డ పుట్టవచ్చు. ఈ టెక్నాలజీతో పుట్టిన పిల్లాడు ఎలాంటి సందర్భంలో కూడా ఆనారోగ్యం బారిన పడడు.2020.. చైనా.. అచ్చం ఇదే టెక్నాలజీని ఉపయోగించి ‘సూపర్ సోల్జర్’ ను సిద్ధం చేస్తున్నారు. ఇది ఎవరో చెప్తున్న మాట కాదు. అక్షరాలా అగ్రదేశం అమెరికా ఆరోపిస్తున్నది. యుద్ధరంగంలోకి దిగిన వీరు నిద్ర, ఆకలి లేకుండా ఎన్ని రోజులైనా విసుగు, విరామం లేకుండా పోరాడే శక్తిని కలిగి ఉంటారంట.అమెరికన్ ఇంటెలిజెన్స్ వివరాల ప్రకారం, రెండేండ్ల క్రితం 2020 లోనే ‘క్రిస్పర్’ టెక్నాలజీ సహాయంతో చైనా సూపర్ సైనికులను తయారు చేయడం ప్రారంభించింది. ఇందుకోసం చైనాలో సైనికుల డీఎన్ఏ నమూనాలను తీస్తున్నారు. ఈ డీఎన్‌ఏను మార్చడం ద్వారా ప్రమాదకరమైన సూపర్ సోల్జర్స్ తయారు చేయాలనే ప్లాన్‌లో చైనా ఉన్నది. అమెరికా చేసిన ఈ వాదనను బ్రిటన్ కూడా సమర్థించడం విశేషం.అప్పటి అమెరికా గూఢచార సంస్థ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్



‘వాల్ స్ట్రీట్ జర్నల్’ పత్రికలో రాసిన కథనం ప్రకారం, ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనదిగా మారేందుకు చైనా అన్ని సరిహద్దులను బద్దలు కొట్టేందుకు సిద్ధంగా ఉన్నది. ఇందులో భాగంగానే సూపర్ సోల్జర్ రూపకల్పన. ‘కెప్టెన్ అమెరికా’, ‘బ్లడ్‌షాట్’ , ‘యూనివర్సల్ సోల్జర్’ వంటి పలు సినిమాల్లో జీన్ ఎడిట్ చేసిన సూపర్ సైనికులను చూపించారు. ఆ టెక్నాలజీని, విజన్‌ను రియాల్టీగా మార్చేందుకు చైనా ప్రస్తుతం కృషి చేస్తున్నదని అమెరికా ఆరోపిస్తున్నది.2018 నవంబర్.. ప్రపంచంలోనే తొలి డిజైనర్ బేబీని తయారు చేసినట్లు చైనాకు చెందిన హే జియాన్‌కుయ్ అనే శాస్త్రవేత్త వెల్లడించాడు. ఇందుకోసం ఎలుకలు, పిల్లులు, మనుషుల పిండాలపై పరిశోధనలు చేశాడు. మానవ పిండంలో డీఎన్ఏ మార్పులు చేసిన తర్వాత అతడు ఈ విషయాన్ని బయటి ప్రపంచానికి తెలిపాడు. ఈ పరిశోధన వల్ల లులూ, నానా అనే ఇద్దరు కవలలు జన్మించారు. హెచ్ఐవీ, అనేక ప్రమాదకరమైన వ్యాధులు ఈ పిల్లలను ప్రభావితం చేయని విధంగా ఈ ఇద్దరు పిల్లల డీఎన్‌ఏను సవరించారు. డిజైనర్ బేబీని తయారు చేసిన రెండేండ్ల తర్వాత మాత్రమే చైనా ఈ టెక్నాలజీ ద్వారా సూపర్ సైనికులను తయారు చేసే పనిని ప్రారంభించిందని అమెరికా నిఘా సంస్థ పేర్కొన్నది.

**సూపర్ సోల్జర్‌తో ఉపయోగాలివీ..**

యుద్ధ సమయాల్లో సాధారణ సైనికులు ఆహారం, వాతావరణం, ఇతర కారణాల వల్ల అనారోగ్యానికి గురవుతుంటారు. అదే డీఎన్‌ఏలో మార్పులు చేయడం వల్ల సూపర్ సోల్జర్‌కు ఎలాంటి జబ్బు రాదు.

సూపర్ సోల్జర్‌కి సాధారణ మనుషుల మాదిరిగా భావోద్వేగాలు ఉండవు. ఇలాంటి పరిస్థితుల్లో మరింత క్రూరంగా, కనికరం లేకుండా ప్రవర్తిస్తాడు.సూపర్ సోల్జర్ సాధారణ సైనికుల కంటే మెరుగ్గా, ఖచ్చితంగా తన లక్ష్యాన్ని అందుకుంటాడని సైన్స్ జర్నల్ నేచర్ బయోటెక్నాలజీ తన నివేదికలో వెల్లడించింది. బయోకెమికల్ కూడా ఈ సూపర్ సోల్జర్‌పై ఎలాంటి ప్రభావం చూపదు. ఈ పరిస్థితుల్లో రసాయన యుద్ధంలో కూడా సూపర్ సోల్జర్‌ను ఆపడం ఎవరి వల్లా కాదు. జన్యు మార్పు కారణంగా తయారయ్యాడు కాబట్టి కాల్చి చంపినా లేదా గాయపడినా యుద్ధభూమిలోనే ఉంటాడు. ఆహార ధాన్యాలు నిండుకుంటే సైనికులు యుద్ధంలో ఎక్కువ కాలం జీవించడం కష్టం. కానీ, సూపర్ సైనికుడు చాలా రోజులపాటు ఆకలి లేకుండా, నిద్రపోకుండా పోరాడగలడు.

## చైనాను శిక్షించడానికి బదులు రివార్డులా?



**న్యూఢిల్లీ:** సరిహద్దులను మార్చేందుకు తవాంగ్ ప్రాంతంలో దురాక్రమణకు దిగిన చైనాకు నరేంద్ర మోదీ ప్రభుత్వం రివార్డులిస్తోందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆదివారంనాడు అన్నారు. శిక్షించడానికి బదులు రివార్డులేమిటని నిలదీశారు. చైనా దురాక్రమణలు, సరిహద్దు ఉద్రిక్తతలు పెరుగుతుంటే మోదీ ప్రభుత్వం మాత్రం అంతా సజావుగానే ఉందని చెబుతోందని, శిక్షించడానికి బదులు వంతపాడటం ఏమిటని ప్రశ్నించారు. ఢిల్లీలో జరిగిన ఆప్ జాతీయ మండలి సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.“చైనా వస్తువుల కొనుగోళ్లను మనం పెంచుకుంటూ పోతున్నాం. ఎందుకు? ఒక్క 2020-21లోనే చైనా నుంచి మనం 65 బిలియన్ డాలర్ల వస్తువులను కొనుగోలు చేశాం. చైనా దురాక్రమణలు పెరుగుతుంటే, మనం ఆ తర్వాత సంవత్సరంలో 95 బిలియన్ డాలర్లు విలువచేసే వస్తువులు కొన్నాం. స్వదేశీ ఉత్పత్తులను ఇబ్బడిముబ్బడిగా మనం పెంచుకోలేమా? మన సైనికుల జీవితాల పట్ల బీజేపీ ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపులు లేవు” అని కేజ్రీవాల్ ఆరోపించారు. చైనా బలగాలు డిసెంబర్ 9న అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో భారత భూభాగంలోకి అడుగుపెట్టడానికి ప్రయత్నించగా, భారత సైనికులు గట్టిగా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలో రెండువైపులా పలువురు సైనికులు గాయపడ్డారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంటులోనూ పలువురు సైనికులు గాయపడిన విషయంపై వివరణ ఇచ్చారు. ఎలాంటి మరణాలు చోటుచేసుకోలేదన్నారు. చైనా బలగాల ప్రయత్నాలను మన సైనికులు గట్టిగా తిప్పికొట్టారని అన్నారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారంనాడు తవాంగ్ ప్రాంతంలో పర్యటించి తవాంగ్ పూర్తి భద్రతతో ఉందని ప్రకటించారు.

## ఐర్లాండ్ ప్రధానిగా భారత సంతతి వ్యక్తి



**డబ్లిన్:** భారతీయ మూలాలు ఉన్న లియో వరాద్కర్(42) ఐర్లాండ్ ప్రధానిగా శనివారం రెండోసారి బాధ్యతలు స్వీకరించారు. ఐర్లాండ్‌లో మూడు పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడి అధికారం పంచుకుంటున్నాయి. కూటమి ంలో ముందే కుదిరిన ఒప్పందం మేరకు ఇంత కాలం ప్రధానిగా ఉన్న మైకెల్ మార్టిన్ రాజీనామా చేసి లియో వరాద్కర్‌కు బాధ్యతలు అప్పగించారు. వరాద్కర్ తండ్రి వైద్యుడు. భారత్‌లో పుట్టి ఐర్లాండ్‌లో స్థిరపడ్డారు. తల్లి ఐర్లాండ్ దేశస్థురాలు. నర్సుగా పనిచేశారు. లియో వరాద్కర్ ఐర్లాండ్‌లోనే జన్మించారు. వైద్యవిద్య పూర్తి చేసుకున్న ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. మొదటిసారి ప్రధాని అయినప్పుడు లియో వయసు కేవలం 38 ఏండ్లు. ఐర్లాండ్ చరిత్రలో అతి పిన్న వయసులో ప్రధాని అయిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. తాను స్వలింగ సంపర్కుడినని లియో 2015లో బహిరంగంగా ప్రకటించారు

## అణు యుద్ధానికి వెనుకాడం : రెచ్చిపోయిన పాక్ మంత్రి



**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీపై పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారి వ్యాఖ్యలు కలకలం రేపుతుండగా పాక్ మంత్రి షజియా మారి అణు యుద్ధానికి సిద్ధమని భారత్‌ను హెచ్చరించారు. పాకిస్తాన్‌కు ఎలా జవాబివ్వాలో తెలుసని, పాకిస్తాన్ వద్ద అణు బాంబు ఉందనే విషయం భారత్ విస్మరించరాదని అన్నారు.
అణ్వాయుధాలున్న తాము మౌనంగా కూర్చోబోమని, అవసరమైన సమయంలో తాము వెనుకడుగు వేయమని పీపీపీ నేత హెచ్చరించారు. తమను దెబ్బతీస్తే చేతులు ముడుచుకుని కూర్చోబోమని, పాకిస్తాన్ దీటుగా స్పందిస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌లో విద్వేషం విరజిమ్ముతున్నారని, మోదీ హయాంలో హిందుత్వను ప్రేరేపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదంతో ముస్లింలకు బారత్ ముడిపెడుతోందని ఆరోపించారు.
కాగా అంతకుముందు పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో ప్రధాని నరేంద్ర మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఐరాస వేదికగా పాకిస్తాన్ ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇచ్చిందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ భుట్టో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒసామా బిన్ లాడెన్ మరణించాడని, కానీ గుజరాత్‌కు చెందిన కసాయి సజీవంగా ఉంటూ భారత ప్రధాని అయ్యారని తాను భారత్‌కు చెప్పదలుచుకున్నానని భుట్టో పేర్కొన్నారు. భారత ప్రధాన, విదేశాంగ మంత్రి ఆరెస్సెస్ మనుషులని, ఆరెస్సెస్ హిట్లర్ స్ఫూర్తితో పనిచేసే సంస్థని వ్యాఖ్యానించారు.

## దుర్గమ్మకు ‘కూచిపూడి’ నీరాజనం



**విజయవాడ** బెజవాడ కనకదుర్గమ్మకు కూచిపూడి కళాకారులు నృత్య నీరాజనం సమర్పించారు. 550 మంది కళాకారులలు ఏకకాలంలో దుర్గమ్మను స్తుతిస్తూ లయబద్ధంగా నర్తించారు. ఇంటర్నేషనల్ కర్నాటిక్ మ్యుజిషియన్స్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ బృంద నృత్యానికి పది వరల్డ్ రికార్డులు దక్కాయి. విజయవాడలోని సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో శనివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో కూచిపూడి నృత్య కళాకారులు ‘అయిగిరినందిని నందితమేదిని విశ్వ వినోదిని నందనుతే..’ అంటూ సాగే స్తోత్రానికి నృత్యం చేశారు. 15 నిమిషాలపాటు కూచిపూడి నృత్యాన్ని మహాబృందంగా ప్రదర్శించి, కొత్త రికార్డు నెలకొల్పారు. 15 మంది వీణా విద్వాంసులు, 15 మంది గాయకులు, 15 మంది ఇతర వాద్య కళాకారులు సంగీతాన్ని సమకూర్చారు.


## మేరుకుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఉప్పల్,వార్త మిర్రర్,డిసెంబర్18:**

ఉప్పల్ నియోజకవర్గం లోని మేరు కుల సంక్షేమ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ (2023)ను ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారు లక్ష్మారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరు కులం ప్రాముఖ్యతను గొప్పతనాన్ని ఆయన ప్రస్తావించారు.బిఎల్ఆర్ ట్రస్టు ద్వారా మేరుకులం సంక్షేమం కోసం అన్ని విధాల సహాయ,సహకారాలు అందిస్తానని చెప్పారు.వెనుకబడిన మేరు కుల ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలను తన ట్రస్ట్ ద్వారా అందిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మేరు కుల సంగం అధ్యక్షులు శనిగారం రాము, ప్రధాన కార్యదర్శి మునిగాల సతీష్ కుమార్, కోశాధికారి సింగు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ గ్రంధాలయ డైరెక్టర్ వస్పుల జంగయ్య



**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 18**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధిలో లక్ష్మీ వెంకటరమణ ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి జంతుక శంకర్ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అమంగల్ మాజీ గ్రంథాలయ డైరెక్టర్ వస్పుల జంగయ్య. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ వస్పుల సాయిలు. జానయ్య. శేఖర్. కృష్ణ నాయక్. శ్రీశైలం. సుధాకర్. ఇదమయ్య. ఈ విహహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది..

## యువత అధర్య పడొద్దు నేను ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 18:**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండా మండలం ఆత్మ స్థైర్యం, దృఢ సంకల్పం, క్రమశిక్షణ తో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా గెలుపు సాధించొచ్చని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శంకర్ కొండ తాండకు చెందిన యువత కు ఆదివారం క్రికెట్ కిట్టు ను అందజేశారు. ఈ కార్యక్రమం లోతలకొండ పల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, శంకర్ కొండ తాండ ఉప సర్పంచ్ ప్రశాంత్ నాయక్, మండల రైతు విభాగం అధ్యక్షులు రూపం వెంకట్ రెడ్డి, కూన స్కైలాబ్, ఆమన గల్లు మున్సిపల్ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, బిఆర్ఎస్వి నియోజవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, యువనాయకులు చలిచీమల సతీష్, బన్నే శేఖర్, శ్రీ ఆదివాసీ, గుజ్జరి గోపి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు కళ్యాణ్ నాయక్,హన్మంతు, నవీన్, నరేష్, లచ్చు, బంటి,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

## నాడు-నేడు ప్రజా సంక్షేమమే టిడిపి లక్ష్యం

సతీష్ బాబు




కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్18:టిడిపి ఆవిర్భావం నుంచి నేటి వరకు ప్రజా సంక్షేమ లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని టిటిడిపి రాష్ట్ర కార్యదర్శి నిరుకొండ సతీష్ బాబు అన్నారు.ఈనెల 21న ఖమ్మంలో నిర్వహిస్తున్న టిడిపి బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు తెలంగాణ, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని అన్నారు.తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పుట్టి,పటేల్ పట్వారి వ్యవస్థ రూపుమాపి,బడుగులకు రాజ్యాధికారం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ పిలుస్తుంది రా కదలిరా అని పిలుపునిచ్చారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క టిడిపి నాయకులు,కార్యకర్తపై ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఆర్థిక సాయం



**నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి వార్త మిర్రర్** :తెలకపల్లి గ్రామానికి చెందిన కొణిగారి పెద్ద వెంకటయ్య వయసు 60 గత కొద్దికాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మధ్యరాత్రి కనుమూశారు. విషయం తెలుసుకున్న బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డపాకుల శివశంకర్ వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారికీ 2000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. తదనంతరం అంతక్రియ యాత్రలో తెలకపల్లి ప్రజలు, కుటుంబ సభ్యులు తదితరుల పాల్గొన్నారు

# క్రైస్తవులకు అండగా కేసీఆర్ సర్కార్:ఎమ్మెల్యే

**ఉప్పల్,వార్త మిర్రర్,డిసెంబర్1:**

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత గౌరవం ఇవ్వాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదని,దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ అంబెడ్కర్ ఆశయాలతో సెక్యులర్ సిద్ధాంతాల ప్రకారం సర్వమత సమానత్వంతో సుపరిపాలన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కె సి ఆర్ నేతృత్వంలో తెలంగాణ క్రైస్తవ సమాజం ఎంతో సంతోషంగా ఉందని కొనియాడారు.క్రిస్మస్ సందర్భంగా కెసిఆర్, కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సాధించాలని యేసు ప్రభును ప్రార్థించాలని అన్నారు.క్రిస్మస్ సోదర సోదరీమణులకు అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవి కుమార్,గరిక సుధాకర్,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

వి బి నరసింహ,ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, నందికంటి శివ,సురం శంకర్,ఎం.డి.మహమూద్, బింగి శ్రీనివాస్,ఆబ్బు భాయ్,అల్లిబిల్లి మహేందర్, ఫోటో బాలు,ఉపేందర్,సుందర్,అశోక్ చారి, బలెండర్,ఆటో శీను,శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్ చారి,రమేష్ గౌడ్,రాజమౌళి,యాదగిరి, ఫారుక్,తిరుపతి,అసద్,బాలు,ఇస్మాయిల్, శ్యామ్,శ్రీకాంత్,శివ,లక్ష్మీనారాయణ,సుబేదార్ యాదవ్,మహిళా నాయకులు శేహనాజ్,సరిత,



సత్యవతి,కనకతార,అంజలి,విజయ్ లక్ష్మి, చిల్కానగర్ డివిజన్ పాస్టర్లు పీటర్ పాల్,నాగయ్య, దేవదానం,జేమ్స్ రాజ్,బొడ్డు జాన్, క్రిస్టియన్ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాళ్లుకు దుప్పట్లు పంపిణీ చేసిన..ముద్దగౌని రామ్మోహన్ గౌడ్



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ :** వనస్థలిపురం గణేష్ టెంపుల్ దగ్గర ఆర్కే పాజిటివ్ హోమియో క్లినిక్ అండ్ స్టోర్స్ ఎదురుగా కీర్తిశేషులు చింతల నాగేశ్వరరావు జ్ఞాపకార్థం కుమారుడు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజనీకాంత్ ఆధ్వర్యంలో చలికాలం పేదవాళ్లు చలితో ఇబ్బంది పడుతున్న 150 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త బి ఆర్ ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియొజకవర్గం ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ లు పాల్గొని పేదవారికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వనస్థలిపురం వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్ స్ఫూర్తి సేవ సమితి అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఎస్ వి శ్రీనివాస్ కిరణ్ కుమార్ గౌడ్ ఎంపీ శ్రీనివాస్ డాక్టర్ తిరుమలేశ్వర్రావు ధీరజ్ కిరణ్ కుమార్ గుప్తా శ్రీకాంత్ బాలు సంజీవ్ కుమార్ మచ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


## గంగుల గోవర్ధన్ రెడ్డి కి సతివియోగం ఓదార్చిన మంత్రి

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ :**

మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్ డివిజన్ పరిధిలోని మహాత్మా గాంధీ లా కాలేజ్ చైర్మన్ గంగుల గోవర్ధన్ రెడ్డి సతీమణి గంగుల అరుణ పరమపదించారు వార్త వినిమంత్రి సబితా ఇంద్రారెడ్డి సరూర్నగర్ డివిజన్ హుడా కాలనీ గోవర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి అరుణ పార్థివ దేహం పై పుష్పగుచ్చాల ఉంచి నివాళులర్పించారు . ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు యెగ్గే మల్లేష్ మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బేరా బాలకిషన్ కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ సిరిపురం రాజేష్ గౌడ్ నియోజకవర్గం టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు లోకసాని కొండల్ రెడ్డి గౌనీ శ్రీనివాస్ గౌడ్ ఆర్కే పురం డివిజన్ అధ్యక్షులు నాగేష్ సాజీద్ తదితరులు పాల్గొన్నారు.




## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 18 :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధిలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి. కైలబ్. చెంద్రశేకర్ రెడ్డి. సతీష్. సుమన్ నాయక్. గోపి. తదితరులు పాల్గొన్నారు

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 18 :** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల%శీ% లోని పెరు మాళ్ళ తండా కు రోడ్డు సౌకర్యం కల్పించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామస్తుల కృతజ్ఞతలు తెలిపారు అన్నతరం జర్నలిస్ట్ మల్లేష్ కు పరామర్శించి నేను ఉన్న అంటూ దైర్యం కల్పించారు కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండల పరిధిలోని పెరుమాళ్ళ గన్య బాగ్ తండాగ్రామాలకు చెందిన వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పెరు మళ్ళ తాండా కు రోడ్డు సౌకర్యం కల్పించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు.శ్రీను నాయక్ నారాయణ నాయక్ ఉప సర్పంచ్ దేస్య నాయక్. గిరిజన భవన్ అధ్యక్షులు పంతుల నాయక్. సీనియర్ నాయకులు వెంకట్ నాయక్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ కొండల్ యాదవ్ రమేష్ గౌడ్ చంద్ర శేఖర్ నాయకులు శ్రీను నాయక్ జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కోరుట్లలో విగ్రహాల ఆవిష్కరణ..



**వార్తమిర్రర్ ప్రతినిధి కోరుట్ల 18:**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో 22వ వార్డు రాంనగర్ బాలాజీ రోడ్ లో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం, కుమ్మరి మొల్ల, సర్దార్ వల్లభాయ్ పటేల్, భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహాలను ఏర్పాటు చేసిన 22వ వార్డు బిజెపి కౌన్సిలర్ మాడవేణి నరేష్ ఇందులో భాగంగా అబ్దుల్ కలాం విగ్రహాన్ని సామాజికవేత్త, రక్తదాన సందానకర్త, కోరుట్ల సీటికేబుల్ రిపోర్టర్ కటుకం గణేష్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం భారతదేశంలో రాష్ట్రపతిగా, శాస్త్రజ్ఞులుగా ఎనలేని సేవలు చేసి మిస్సైల్ మాన్ గా గుర్తింపు పొంది ఎంతో కృషి చేశారని ఆయన ఆశయాలను మరవకుండా యువత ఆయన ఆశయాలను పాటించి



యువత సన్మార్గంలో నడవాలని ఆయన అన్నారు అలాగే కుమ్మరిముల్లా విగ్రహాన్ని శాలివాహన సంఘ సభ్యులు ఆవిష్కరించారు అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని మున్నూరు కాపు సంఘ సభ్యులు నీలి శ్రీనివాస్ ఆవిష్కరించారు మరియు అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని మరియు ఉచిత మంచినీటి ప్లాంట్ ని 22వార్డు కౌన్సిలర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజల సౌకర్యార్థం ఉచిత వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశానని ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వార్డు ప్రజలకు వార్డు కౌన్సిలర్ మాడవేణి నరేష్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘ సభ్యులు, మున్నూరు కాపు సంఘ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నాలుగో వార్షికోత్సవానికి ఆహ్వానం



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15 డివిజన్ బిజెపి క్వార్టర్స్ దీన్ దయాల్ నగర్ లోని 20వ తేదీ మంగళవారం రోజున జరిగే శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నాలుగో వార్షికోత్సవానికిలి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి దీపులాల్ చౌహాన్ తెరాస అధ్యక్షులు ఆర్కెల కామేష్ రెడ్డి పల్లె జంగయ్య గౌడ్ జరుపుల అనిత నాయక్ కొండూరు సోమేశ్వర్ నరసింహ యాదవ్ గడ్డం జగన్ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహుజన నాయకుడు జంతుక శంకర్. శృతి వివాహ వేడుకలో పాల్గొన్న దళిత బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 18:**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్ జై భీమ్ యూత్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ జంతుక అండ్ శృతి వివాహ వేడుకలకు వెళ్లి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో మిఠాయిపల్లి రమేష్. కొమ్ము ప్రసాద్. జంతుక కిరణ్. రంజిత్ కుమార్. కంబాలపల్లి అల్లాజి. బాబురావు జంతుక గిరి కట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 18 :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలం సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరమని గ్రామ అభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పేదల ప్రభుత్వామని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. రావిచెడు గ్రామానికి చెందిన సత్తయ్య గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం కార్పోరేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తుందనే భరోసాతో సీఎం సహాయనిధికి అప్లై చేసుకున్నారు. అయితే సీఎం సహాయనిధి నుండి సత్తయ్య గౌడ్ కి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో 27,500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కు మంజూరైంది. ఈ చెక్కుని ఈరోజు జెడ్పిటిసి నివాసంలో స్థానిక నాయకుల సమక్షంలో జడ్పిటిసి చేతుల మీదుగా బాధితులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు గోపాల్ మంజుల చంద్రమౌళి రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి బాలకృష్ణ సర్పంచులు యాదయ్య కృష్ణయ్య భారతమ్మ నరసింహ గౌడ్ భాగ్యమ్మ జంగయ్య డైరెక్టర్లు సేవ్య వెంకటయ్య వార్డు సభ్యులు భీమన్ నాయకుడు లక్ష్మయ్య రాజు కృష్ణ మాజీ సర్పంచ్ కృష్ణ నాయక్ నాయకులు తదితరులు

## సివిల్ సప్లయ్ హమాలీల సమస్యలు పరిష్కరించాలి

**-టంగుటూరి రాములు**




**చౌటుప్పల్ వార్త మిర్రర్ :** సివిల్ సప్లయ్ హమాలి కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి పెంచిన రేట్ల ఒప్పందం జీవోను వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి మండల అధ్యక్షుడు టంగుటూరి రాములు అన్నారు. సివిల్ సప్లయ్ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ యాడ్ ముందు సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా టంగుటూరి రాములు మాట్లాడుతూ గత ఆగస్టు నెలలో రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో యూనియన్ నాయకులు సమక్షంలో చర్చలు జరిపి నాలుగు నెలలు గడుస్తున్న పెంచిన ఒప్పందం రేట్ల ప్రకారం జీవో విడుదల చేయకపోవడం దారుణమన్నారు వెంటనే జీవో విడుదల చేయకపోతే ఆందోళనలు మరింత ఉద్రతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ హమాలి వర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు శంకరయ్య, కొక్క సైదులు, బోదుల లింగస్వామి, ఇరిగె సంజీవ, బోదుల యాదయ్య, పాపగల్ల లింగస్వామి, ఎండి అబ్బాస్, మేడి మహేష్, కస్తూరి శంకరయ్య, శ్రీకాంత్, కాసోజు వెంకటయ్య, కొరగోని స్వామి, ఎర్ర ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కు సబితా ఇంద్రారెడ్డి కి ఆహ్వానం



శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ 20వ తేదీ మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ 31 వ డివిజన్ జనప్రియ మహానగర్ 5%ష్ట్ర% బ్లాక్లో జరిగే మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి యువ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి కి ఆహ్వానం పలికిన అన్నదాన ప్రభు శ్రీ సాయి గురు స్వామి ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ భర్త కొంతం రాజు మహేశ్వరం నియోజకవర్గ యువజన విభాగం జర్నల్ సెక్రటరీ సుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్





**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 18**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధి పోలేపల్లి గ్రామంలో పలు అభివృధి కార్యక్రమాలలో పాల్గొన్ని అంతరం కల్వకుర్తి లో మేరీ చాయ్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలు ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచావని ఈరోజు వరకు తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులకు పెన్షన్ వికలాంగులకు పెన్షన్ ఆడబిడ్డ పుడితే 15000 మరియు మూగ బిడ్డ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ రైతు బీమా దళిత బంధు ఇలాంటివి ఎన్నెన్నో పథకాలు అభివృద్ధి పరుస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలపుర%శీ% శ్రీనివాస్ రెడ్డి. అమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్. పి ఏ సీ ఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా. ఎంపీటీసీ కుమార్. జెడ్పీటీసీ అనురాధ పత్యనాయక్. రైతు సమన్వయ కమిటీ సభ్యులు నిట్ట నారాయణ. చుక్క నిరంజన్ గౌడ్. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. విఠాయిపల్లి రమేష్. జంతుక కిరణ్. పూసల భాస్కర్. రంజిత్ కుమార్. కొమ్ము ప్రసాద్. లండ%శీ% యాదగిరి. జంతుక అల్లజి. విజేందర్. నరేందర్.కృష్ణ. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు




## మల్లికార్జున స్వామి దేవాలయాని పరిశీలించిన అమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్



**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 18 :**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్నా మల్లికార్జున స్వామి ఆలయ పనులను పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్. మరియు రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్కా నిరంజన్ గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఎనమల రమేష్. ఈ కార్యక్రమంలో యాదవ సంగ కార్య వర్గం పూల వెంకటేష్, కొమ్ము ప్రసాద్,కామల్ల ప్రకాష్,జంతుక కిరణ్,కంబాలపల్లి అల్లాజీ, జంతుక గిరి,చౌలపల్లి నగేష్,శ్రావణ్ తధితరులు పల్గొన్నారు.

## గోల్డ్ రెడీమేడ్ గార్మెంట్స్ షోరూంను ప్రారంభించిన..సబితా



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో గోల్డ్ రెడీమేడ్ గార్మెంట్స్ షోరూంను ప్రారంభించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డిప్యూటీ మేయర్ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్లు కో-ఆప్షన్ సభ్యులు మీర్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు. అర్కల కామేష్ రెడ్డి జల్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ యూసఫ్ పటేల్ మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనం



**చౌటుప్పల్ వార్త మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ హెచ్ 9 హెటల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2003 2005 ఇంటర్ బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శత్రుజ్ఞ రెడ్డి హాజరయ్యారు పూర్వ విద్యార్థులు తమ మధుర జ్ఞాపకాలు స్నేహితులతో పంచుకొని సంబరాలు జరుపుకున్నారు అనంతరం శత్రుజ్ఞ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనకు నన్ను ముఖ్యఅతిథిగా పిలిచిన నా విద్యార్థులకు ధన్యవాదాలు ఈ సమ్మేళన కార్యక్రమంలో విద్యార్థులతో ఆనాటి రోజుల జ్ఞాపకాలు గుర్తు చేసుకొని సంబరాలు చేసుకోవడం చాలా సంతోషకరమైనది అన్నారు, విద్యార్థిని విద్యార్థులు అందరు పాల్గొన్నారు,

## బెల్టు షాపులను కట్టడి చేసి.. గీత కార్మిక ఉపాధికి భరోసానివ్వాలి

**కల్లెడ గీతా కార్మికుల సంఘం భబెల్టు షాపులను కట్టడి చేసి.. గీత కార్మిక ఉపాధికి భరోసానివ్వాలి**



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 18 :కల్లెడ గీతా కార్మికుల సంఘం భవన ప్రారంభోత్సవంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిలిజగిత్యాల రూరల్ మండలం కల్లేడ గ్రామంలో గీత కార్మికుల నూతన సంఘ భవన ప్రారంభోత్సవంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గీత కార్మికులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.ఊరు రా బెల్ట్ షాపులతో గీత కార్మికుల ఉపాధికి గండిపడుతోంది.రాష్ట్ర ప్రభుత్వమే ఊరు రా మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు.నిత్యం చెట్లు ఎక్కుతూ, రోజంతా కష్టపడినా గీతా కార్మికుల ఇళ్లు గడవని పరిస్థితి నెలకొంది.బెల్ట్ షాప్ లో నియంత్రించి, గీతా కార్మికుల ఉపాధికి భరోసా నివ్వాలని డిమాండ్ చేశారు.గీత కార్మికుల ఉపాధికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని జీవన్ రెడ్డి అన్నారు.వన ప్రారంభోత్సవంలో
పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి.
జగిత్యాల రూరల్ మండలం కల్లేడ గ్రామంలో గీత కార్మికుల నూతన సంఘ భవన ప్రారంభోత్సవంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గీత కార్మికులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.ఊరు రా బెల్ట్ షాపులతో గీత కార్మికుల ఉపాధికి గండిపడుతోంది.రాష్ట్ర ప్రభుత్వమే
ఊరు రా మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు.
నిత్యం చెట్లు ఎక్కుతూ, రోజంతా కష్టపడినా గీతా కార్మికుల ఇళ్లు గడవని పరిస్థితి నెలకొంది. బెల్ట్ షాప్ లో నియంత్రించి, గీతా కార్మికుల ఉపాధికి భరోసా నివ్వాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల ఉపాధికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని జీవన్ రెడ్డి అన్నారు.

## 50 వేల ఆర్థిక సాయం



**నాగరకర్నూల్ జిల్లాతెలకపల్లి వార్త మిర్రర్ :** గడ్డంపల్లి గ్రామానికి చెందిన చిట్టయ్య అనూష, కి మోకాలివైద్యం కోసం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సహకారంతో 50 వేల ఎల్ఓసి లెటర్ తీసుకోవడం జరిగిందికార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధుగారు గ్రంథాలయ చైర్మన్ హనుమంత రావు గారు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి గారు రైతుబంధు అధ్యక్ష మాధవ రెడ్డి గారు బంగారయ్య గారుగడ్డంపల్లి సర్పంచ్ లక్ష్మయ్య గారుయువజన నాయకుడు రాము గారు పాల్గొన్నారు

## బీబీ నగర్ ఎయిమ్స్ ని సందర్శించిన కేంద్ర మంత్రి మాన్సుఖ్ మాండవీయ



ఘన స్వాగతం పలికిన ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

**యాదాద్రి వార్త మిర్రర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ నీ సందర్శించిన కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి కి ఘన స్వాగతం పలికిన. ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భటియ వైద్యులు ఈ కార్యక్రమానికి హాజరైన

భువనగిరి ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వేద ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,

**దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ::**

**దేవరకొండ డిసెంబర్ 18 వార్త మిర్రర్ :::::**

ఆహ్లాద కరమైన వాతావరణంలో భాగ్యనగరాలకు దీటుగా సకల సౌకర్యాలతో ఈ ఫ్యామిలీ రెస్టారెంట్ లో దేవరకొండ పట్టణంలో నిర్మించడం గొప్ప విషయం అని శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి అన్నారు.. ఆదివారం రోజు దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేద ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మండి ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,దేవరకొండ రమావత్ రవీంద్ర కుమార్, నల్లగొండ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో నూతనంగా నిర్మించిన వేద ఫ్యామిలీ రెస్టారెంట్ లో తమ కుటుంబ సభ్యులకు చక్కని వాతావరణం లో కలిసి రకరకాల రుచులతో తినే విధంగా యజమాన్యం ఏర్పాటు చేశారని వారు తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో హైదరాబాదు కు ఏమాత్రం తగ్గకుండా అన్ని సౌకర్యాలతో ఇక్కడ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని కాదు అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన వేదాలు ఫ్యామిలీ రెస్టారెంట్ యజమాన్యాన్ని మెచ్చుకున్నారు.. ఈ అవకాశాన్ని దేవరకొండ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు..



ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, వడిత్య దేవేందర్ నక్క వెంకటేష్, కాసారం సర్పంచ్ యాదయ్య, కొంద్ర మల్లేశ్వరి, జయప్రకాష్ నారాయణ, సర్పంచ్ల ఫోరం



అధ్యక్షుడు శీను నాయక్, నల్లగాసు విజయ్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు...

## చింతపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల ఇంచార్జ్ ఎస్ఓ ను వెంటనే విధుల నుంచి తొలగించాల :.



**-ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ,ఎన్ఎస్యుఐ**

**చింతపల్లి డిసెంబర్ 18 వార్త మిర్రర్ :**

ఆదివారం నాడుచింతపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్,ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండి ఖదీర్ మాట్లాడుతూ..

చింతపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలో రాజకీయ జోక్యానికి పరాకాష్టగా తయారయిందని నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల తీరు ప్రశాంత వాతావరణంలో సాగాల్సిన పాఠశాల రోజూ విద్యార్థుల కన్నీటి కష్టాల బూతులు.అసభ్య మాటలతో సాగుతుంది. విద్యార్థులను, ఉపాధ్యాయులను ఇన్చార్జి ఎస్ఓ ఓపక్క బూతులు తిడుతూ, మరో పక్క విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించక పోవడంతో పాఠశాల విద్యార్థులు మానసిక క్షోభకు గురవుతున్నారని. రాజకీయ పలుకుబడులను ప్రదర్శిస్తూ ఉపాధ్యాయులను, విద్యార్థులను తిడుతుండడంతో విసుగెత్తిన ఉపాధ్యాయులువిద్యార్థులు జిల్లా విద్యాశాఖాధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే ఇన్చార్జీ ఎస్ఓ వ్యవహార శైలిపై నెల రోజుల క్రితం పాఠశాలకు వచ్చి విచారణ చేపట్టి. నేటికి చర్యలు తీసుకోకపోవడం ఏంటని పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ వారిని కాదని ఇన్చార్జి ఎస్ఓను నియ మించడంపై అధికార పార్టీ నాయకుల అండదండలు తనకు ఉన్నాయని తనను ఎవరూ ఏమిచేయలేరని, అహంకారంతో నియంతృత్వంగా వ్యవహరిస్తున్న ఇన్చార్జి ఎస్ఓను వెంటనే విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అనేకసార్లు పైఅధికారులకు విద్యార్థు ఉపాధ్యాయులు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించని డిఈఓపై ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు..

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్,నాయకులు వట్టికోట శ్రీకాంత్,నరసింహ తదితరులున్నారు...

## టీటీడీ కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన

# శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**దేవరకొండ డిసెంబర్ 18 వార్త మిర్రర్ :::**

దేవరకొండ పట్టణంలోని తాటి కోల్ ఎక్స్ రోడ్లో ఉన్న టీటీడీ కల్యాణ మండపాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నల్లగొండ రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్ దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నిర్వాహకులు దొడ్డి జగతయ్యతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ మండపం సామాన్యులకు తక్కువ ధరతో అందుబాటులో తీసుకొచ్చి ఈ ప్రాంతానికి మంచి ఫంక్షన్ హాల్గా సౌకర్యంగా ఉందని వారు తెలిపారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా వివాహ శుభకార్యాలతో పాటు అనేక కార్యక్రమాలను ఫంక్షన్ హాల్స్ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నారని అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసిన టిటిడి కళ్యాణ మండపాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్ వార్డు కౌన్సిలర్ నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ కొంద్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ జయప్రకాష్ కర్నాటి పురుషోత్తం ప్రింటర్



శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్



**యాదాద్రి వార్త మిర్రర్:** నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఈసం శ్రీనివాస్ సుజాత వారి కుమార్తె కావ్య వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికిల మెట్ల శ్రీహరి వార్త మిర్రర్ రిపోర్టర్స్ గొల్లూరి గణేష్ సాగర్ ఏలే భాస్కర్ టిఆర్ఎస్వి నాయకులుగుండమల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పనిచేస్తున్న గిరిజన సంక్షేమ కార్యాలయంలో పనిచేస్తున్న అవినీతి ఏవోను సస్పెండ్ చేయాలి ఏస్ ఎఫ్ ఐ డిమాండ్

**దేవరకొండ డిసెంబర్ 18 వార్త మిర్రర్ :**

భారత విద్యార్థి పేడరేషన్ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ నల్గొండ గిరిజన సంక్షేమ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న ఎండి.జాఫర్ కలెక్టర్ కార్యాలయంలో అవినీతి అక్రమాలకు కేరఫ్ అడ్రస్ గా మారారని తక్షణమే అతనిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.. ఎందుకనగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న నేపథ్యంతో గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వాలంటీర్లను నియమించింది. ఇతను ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా వాలంటరీల నియామకంలో సీనియార్టీ పాటించకుండా ఇతడు డబ్బులకు ఆశపడి ఇతరుల దగ్గర డబ్బులు తీసుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఓవర్టేక్ చేస్తున్న ఏవో జాఫర్ పై చర్యలు తీసుకోగలరు అని కోరుతున్నాం. ఇందులో భాగంగా గిరిజన విద్యార్థుల విదేశీ చదువులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకంలో ఒక్కొక్క గిరిజన విద్యార్థి చదువుల పట్టి సుమారు 20 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో వారికి సహాయం చేయకుండా డబ్బుల కోసం పీడిస్తూ మీకు సుమారు 20 లక్షల రూపాయలు వస్తున్నాయి. కావున నాకు లక్ష నుండి రెండు లక్షల రూపాయలు ఇస్తేనే విద్యార్థుల ఫైలు ముందుకు కలుగుతాయని డబ్బులు ఇవ్వకుంటే విద్యార్థి ఎలిజిబిలిటీ కాలేదు అంటూ గిరిజన విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఏవో జాఫర్ పై సమగ్ర విచారణ చేపట్టాలని తమరి కోరుతున్నాం. మరియు గిరిజన వసతి గృహాల్లో పనిచేస్తున్న పార్ట్ టైంవర్కర్లు ను కాంట్రాక్ట్ వార్డెన్ల దగ్గర డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే రెన్యువల్ చేస్తూ డబ్బులు ఇవ్వని వారిని మానసికంగా పీడిస్తూ ముక్కు పిండీ డబ్బులు వసూలు చేస్తున్న ఏవో పై సమగ్ర విచారణ జరిపించి తక్షణమే అతనిని సస్పెండ్ చేయాలని గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద గిరిజన విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించాలని మన ఊరు మనబడి ప్రణాళికలో అన్ని పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు న్యాయం చేయాలని చూస్తుంటే ఇలాంటి అవినీతి త్రీమింగాలాలు అడ్డు పడుతున్నాయని అన్నారు.తక్షణమే ఇతనిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం లోనే అవినీతి అధికారులను అరికట్టడంలో కలెక్టర్ ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనిఅన్నారు.ఇది సరైన వైఖరి కాదని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సంతోష్, శ్రీను,జాను, రాహుల్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు...

## తైక్వాండో అసోసియేషన్ అధ్వర్యంలో బెల్ట్ ల ప్రదానోత్సవం

**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 18 :** కోరుట్ల పట్టణంలో ఐలపుర్ రోడ్ లో నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ లో 50 మంది ప్లేయర్స్ పాల్గొని వివిధ రకాల కలర్ బెల్ట్ లు సాధించడం జరిగింది.ఈ బెల్ట్ లని కార్యక్రమ ముఖ్య అతిథిగ కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కర చంద్ర శేఖర్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది.కార్యక్రమంలో ప్రముఖ మీడియా ప్రతినిధులు,విలేకరులు, మాస్టర్ జి సంతోష్ మాస్టర్ ( తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ) , సంతోష్ మాస్టర్ ( కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ), మాస్టర్స్ సోయాబ్,రమ్య మరియు తల్లిదండ్రులు మరియు పాత్రికులు లక్ష్మిరాజం (టీవీ 5)మిర్జా ముక్రం బైగ్ న్యూస్ నో తెలుగు,హుస్సేన్ న్యూస్ రీడర్,గంగాధర్ మీడియా టుడే, పాల్గొన్నారనీ కార్యక్రమం నిర్వాహకులు కోరుట్ల తైక్వాండో క్లబ్ ఫౌండర్ మరియు తైక్వాండో కోచ్. మాస్టర్ నేతాజీ ( నావనంది రమేష్ ) తదితరులు ఉన్నారు



## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప్పల లింగస్వామి

**యాదాద్రి వార్త మిర్రర్** : నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఈసం శ్రీనివాస్ సుజాత వారి కుమార్తె కావ్య వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి ఆర్ట్ శ్రీనివాస్ డాక్టర్ వెంకటేష్ భూపని బలరాం తదితరులు పాల్గొన్నారు



# చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిననకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





చిట్యాల వార్త మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో 8 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు, ఈ ప్రాంత రైతుల ప్రధానమైన ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువ పనులు కాంట్రాక్టర్ల లోపంతో పనులు జాప్యం జరిగిన మాట వాస్తవమని, త్వరతగతిన పనులు పూర్తి చేసేలా కార్యాచరణ జరుగుతుందన్నారు, ఇప్పటికే శివనేనిగూడెంలో 40 లక్షలతో పలు అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు, ఇంకా ఓపెన్ డ్రైన్ నిర్మాణానికి 24 లక్షలు, సిసి రోడ్లకు 30 లక్షలను మంజూరు చేశాం, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు, పనిచేసి వారికే అండగా ఉండాలనీ, పనిచేసి నాయకులకే మద్దతు తెలపాలని మళ్లీ కేసీఆర్ ప్రభుత్వానికే మద్దతు తెలపాలని ఆయన కోరారు..

చిట్యాల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ బకెట్ బిర్యాని సెంటర్ ను ఆదివారం సాయంకాలం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు..

## బెజవాడ శేఖర్ ని పరామర్శించి, 30,000రూ.హార్ధిక సహాయం



**పిసిసి సభ్యులు నేనావత్ కిషన్ నాయక్**
**దేవరకొండ డిసెంబర్ 18 వార్త మిర్రర్ :**

దేవరకొండ పట్టణానికి చెందిన బెజవాడ శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయాలైన విషయాని తెలుసుకున్న నేనావత్ కిషన్ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి బెజవాడ శేఖర్ ని పరామర్శించి ఆరోగ్యం గురించి తీసుకొని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది...

అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం కై 30,000రూ.హార్ధిక సహాయంగా ఇచ్చిన బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి,యువ నాయకులు,సహాయం చేయడంలో గొప్ప వ్యక్తిత్వం,అడగ్గానే వెంటనే సాయం చేసే వ్యక్తి,ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న దేవరకొండ ముద్దుబిడ్డ పీసీసీ సభ్యులు,అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ఈ కార్యక్రమంలో అంకురి నరసింహ ,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కేతావత్ శ్రీధర్ నాయక్,నాయకులు రాజా నాయక్,నాగరాజు పాల్గొన్నారు.

## మిరప రైతులకు జియోలాజిక్స్ బయోటెక్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



రేగొండ : వార్త మిర్రర్ :

**మిరప రైతులకు జీయో లాజిక్స్ బయోటిక్ వారి ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన మెరుగు భద్రయ్య అను రైతు మిరప క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు శాస్త్రవేత్త పుష్కర్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జియోలాజిక్స్ బయోటెక్ వారి శ్రీలేఖ తెగకు చెందిన మిరప రకం రైతులను లాభాల బాటలో ఉంచేలా తోడ్పడుతుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రోగ నిరోధక శక్తి కలిగి ఉండడం ఈ బ్రీడ్ ప్రత్యేకత. ఈ రకంలో చిగురు కొమ్మలు అధికంగా పెరగడం కాయ పరిమాణం మొదటి దశ నుండి మొదలుకొని చివరి దశ వరకు ఒకే విధంగా ఉంటుందన్నారు. కాయ పరిమాణంతోపాటు గింజలు ఎక్కువగా ఉండటం వలన అధిక బరువుతో పంట దిగుబడి ఎక్కువగా ఉంటుందని వారు పేర్కొన్నారు.**

**రైతు భద్రయ్య మాట్లాడుతూ...**

**ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఈ విత్తనాన్ని ఎంచుకోవడం ద్వారా పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు అధిక దిగుబడి వచ్చే విధంగా భరోసాగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్ కే.శ్రావణ్ కుమార్, జంబుల నరసింహ స్వామి,వరంగల్ అంబికా ఆగ్రో ఏజెన్సీస్ ప్రతినిధి రాజు, రాజరాజేశ్వర ఫెర్టిలైజర్స్ అండ్ డీలర్స్ ప్రతినిధి వెంకటేష్, రేగొండ లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్ ప్రతినిధి తిరుపతి తో పాటు ఐదు వందలకు పైగా ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.**

## నాలుగేళ్ల కాలంలో అపారమైన అభివృద్ధి

**వేములపల్లి ప్రజల ఆనందానికే సర్పంచ్ దంపతులు**

**రూ.24.96 కోట్లతో పలు నిర్మాణాలు**

**జిపి భవనానికి భూ విరాళం**

**మొగుళ్లపల్లి: వార్త మిర్రర్**

నాలుగేళ్ల తమ పరిపాలన కాలంలో అపారమైన అభివృద్ధి చేసి ఆ గ్రామ ఆనందం కోసం పరితపిస్తున్న సర్పంచ్ దంపతుల అభివృద్ధి మంత్రమిది. ఇప్పటికే గ్రామంలో తిష్ట వేసిన సమస్యల పరిష్కారం కోసం వారు అల్లాడుతున్న తీరు ప్రశంసనీయం. జనవరి 21, 2019లో సర్పంచ్ గా పదవి చేపట్టిన గ్రామ సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి దారి దిక్కున లేని గ్రామానికి రూ.24.96 పలు అభివృద్ధి పనులు చేసి తనదైన ముద్ర వేసుకున్నారు. గ్రామం శివారులో ఉన్న వాగులపై బ్రిడ్జిలు నిర్మించడం, అలాగే చెక్ డ్యాముల నిర్మాణం చేసి ప్రధాన ఇబ్బందులను తొలగించారు. రైతుల సౌకర్యార్థం ఊర చెరువు మరమ్మత్తులు, రైతు వేదిక భవనం ఏర్పాటుతో పాటు పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్డు, కాల్వలకు గండ్లు పూడ్చివేత, వంతెనల ఏర్పాటుతో పాటు రోడ్ల నిర్మాణాలు, రహదారి సౌకర్యాలు మెరుగుపరచడం గమనార్హం. ప్రధానంగా చెప్పుకోవాల్సిందేమిటంటే గ్రామపంచాయతీకి నూతన భవన నిర్మాణం కోసం తన భర్త బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి తల్లిదండ్రులైన బెల్లంకొండ భాగ్యమ్మ-లక్ష్మారెడ్డి దంపతుల స్మారకర్థం తన స్వంత భూమి మూడు గుంటలు ఇవ్వడం ప్రశంసనీయం. గ్రామంలో ఎలాంటి నేరాలు, గలాటాలు జరగకుండా స్వంత ఖర్చులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం విశేషం. ఇదిలా ఉండగా మాధవి భర్త శ్యాంసుందర్ రెడ్డి 2021 సంవత్సరంలో టిఆర్ఎస్ లో క్రియాశీలకంగా పని చేశారు. తదనంతరం గండ్ర వెంకటరమణారెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పదవి నిర్వహించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన మాధవి ప్రజల ఆకాంక్ష మేరకు..భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో పాటు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే అండదండలతో గ్రామాభివృద్ధికి కృషి చేశామని మాధవి శ్యాంసుందర్ రెడ్డిలు చెప్పుకోవడం గమనార్హం. అంతేకాకుండా గ్రామంలో ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించేందుకు సర్వదాసిద్ధమని వారు అంటున్నారు.

## గ్రామం పచ్చగా ఉండాలి..! అందులో మనం ఉండాలి!!ఇది జడల్ పేట సర్పంచ్ కామిడీ రత్నాకర్ రెడ్డి ఆరాటం



**చిట్యాల : వార్త మిర్రర్**

తాను వివిధ పార్టీలలో కొనసాగినప్పుడు వివిధ గ్రామాలను పర్యటించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో తిలకించిన ప్రకృతి సౌందర్యానికి ఆకర్షితుడైన తాను తన ఊరు కూడా ఇలా ఉంటే ఎంత బాగుండేదని పరితపించే జడల్ పేట గ్రామ సర్పంచ్ కామిడీ రత్నాకర్ రెడ్డి ఆర్ఎస్ఎస్ నుంచి మొదలైన తన ప్రస్థానం..బిజెపి, టిడిపి దాకా చేరుకుంది. టిడిపిలో వివిధ పదవులు నిర్వహించి పాఠశాల అభివృద్ధికి అప్పటి విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి చేత పాఠశాలకు అనేక పనులను చేపట్టారు. ప్రహరి గోడలు, తరగతి గదులను నిర్మించి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. ఉపాధ్యాయుల కొరతను లేకుండా చేశారు. 2019లో గ్రామ సర్పంచ్ గా గెలిచిన కామిడీ రత్నాకర్ రెడ్డి తొలుత గ్రామపంచాయతీ పరిధిలో పచ్చదనం కోసం కృషి చేశారు. దానికోసం ఒకచోట మూడు ఎకరాలు, మరోచోట ఐదెకరాలలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. వాటి పరిరక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా గ్రామంలో ప్రభుత్వానికి చెందిన భూమి లేకపోవడంతో తన తండ్రి మల్లారెడ్డి స్మారకర్థం స్మశాన వాటిక నిర్మాణానికి భూమి విరాళంగా ఇచ్చారు. గ్రామంలోని అంతర్గత రోడ్లను నిర్మించి, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. పచ్చదనం, పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నారు. పలు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం అత్యవసర సమయాల్లో నీటి సరఫరా కోసం ట్రాక్టర్ ఖరీదు చేశారు. ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకుని ప్రకృతి వనాలు, షెగ్రిగేషన్ షెడ్డు నిర్మాణంతో పాటు గ్రామానికి పలు పనులు చేపడుతూ గ్రామం పచ్చగా ఉండాలి.. అందులో మనం ఉండాలనే ధ్యేయంగా పదవి కొనసాగిస్తున్నారు.



## పెద్ద లక్ష్మి దశదినకర్మ కి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన





**బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్**
**యాదాద్రి వార్త మిర్రర్:**

బొమ్మలరామారం మండల కేంద్రంలో ఆంధ్రప్రభ రిపోర్టర్ బీరు మల్లయ్య మాతృమూర్తి దశదిన కర్మకి హాజరైన రాష్ట్ర బిజెపి నాయకులు హరి శంకర్ గౌడ్ పెద్ద లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

## దేవాలయం అభివృద్ధి కి కృషి.



**తుర్కయాంజల్, వార్త మిర్రర్:**

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంఅభివృద్ధి కి కృషి చేస్తానని .ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,స్థానిక ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి అన్నారు.

తుర్కయాంజల్ మున్సిపాలిటీ మునుగనూర్ గ్రామంలో ని మల్లన్న గుట్ట లో నెలకొన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ముఖ ద్వారం,ఎల్లమ్మ గుడి పునరుద్ధరణ పనులను ఆదివారంఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి , మున్సిపల్ అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డితో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనూరాధ రాంరెడ్డి, జిల్లా రైతుబంధు చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ సామ సంజీవ రెడ్డి, కౌన్సిలర్లు వేముల స్వాతి, తాళ్లపల్లి సంగీత, నాయకులు తాళ్లపల్లి మోహన్ గుప్తా, నక్క రమేష్ గౌడ్, నక్క శ్రీనివాస్ గౌడ్, కొంతం యాది రెడ్డి,వేముల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైతు హక్కుల సాధన సమితి చౌటుప్పల్ మండల అధ్యక్షుడుగా బందరపు రాజుగౌడ్



చౌటుప్పల్ వార్త మిర్రర్ :

**తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి చౌటుప్పల్ మండల అధ్యక్షులుగా బంధారపు రాజుగౌడ్ ఎన్నికయ్యారు.సరిహద్దుల్లో సైనికులు దేశానికి కాపలా కాస్తుంటే దేశంలోపల ప్రజలకు కావాల్సిన ఆహారాన్ని పండిస్తూ రైతు దేశాన్ని కాపాడుతున్నాడని చౌటుప్పల్ మండల రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షుడుగా ఎన్నికైన రాజు గౌడ్ అన్నారు.చౌటుప్పల్ మండలంలో రైతుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి రైతుల సమస్యలపై పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు.**

**తెలంగాణ రాష్ట్ర కమిటి నిర్ణయం మేరకు రాష్ట్ర కమిటి కార్యదర్శి టేకుల మంజుల రెడ్డి, రాష్ట్ర కమిటి ఆర్గనైజర్ సెక్రెటరీ సబిత రెడ్డి, భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సప్పిడి లింగారెడ్డి సమక్షంలో చౌటుప్పల్ మండలం అధ్యక్షులు గా బందరపు రాజు గౌడ్ ను నియమించడం జరిగింది. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర కమిటి సమావేశంలో అందజేయడం జరిగింది.**

## పండించిన వరి ధాన్యం ప్రాణాల మీదికి తీసుకొచ్చింది

**మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్:**

పండించిన వరి ధాన్యం తన ప్రాణాల మీదికి తీసుకొచ్చిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మొగుళ్ళపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన ఇందుర్తి రాజయ్య 57 గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ.. తనకున్న వ్యవసాయ భూమిలో వరి ధాన్యం పంట వేసి పండించాడు. ఈ క్రమంలో తేమగా ఉన్న వరి ధాన్యాన్ని ఇస్సిపేట సొసైటీ సెంటర్ లో ఆరబోశాడు. కాగా శనివారం అర్ధరాత్రి 9 గంటల సమయంలో ధాన్యానికి కాపలాగా పడుకున్న సమయంలో వరి ధాన్యం కొనుగోలుకై అక్కడికి వచ్చిన %ూ్రా 01 ఔ% 9899 నంబర్ గల లారీ అతడిపై నుంచి దూసుకెల్లింది. లారీ డ్రైవర్ దారి గుండా కాకుండా మృతుడు రాజయ్య పడుకున్న వరిధాన్యంపై నుండి అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్లడంతో మృతుడి తల నుజ్జునుజ్జై, చేతులకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఇందుర్తి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జాడీ శ్రీధర్ తెలిపారు.

## జై గౌడ్ ఉద్యమం రేగొండ మండల అధ్యక్షుడిగా గండు మహేందర్ గౌడ్



**రేగొండ : వార్త మిర్రర్:**

జై గౌడ్ ఉద్యమం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల అధ్యక్షుడిగా సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన గండు మహేందర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర రాజు గౌడ్ ప్రకటించారు. గండు మహేందర్ గౌడ్ గౌడ జాతి ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తూ..గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసేవాడని, ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం ఈ మేరకు మహేందర్ గౌడ్ ను జై గౌడ ఉద్యమం రేగొండ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మహేందర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతను అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. గౌడ జాతి ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర రాజు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, జై గౌడ్ ఉద్యమం యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర రాకేష్ గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వజ్ర రవికుమార్ 4 వ వర్ధంతి...



**పరకాల : వార్త మిర్రర్**

పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకుడు, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుంగశిష్యుడు స్వర్గీయ. వజ్ర రవికుమార్ నాలుగవ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో స్వర్గీయ. వజ్ర రవికుమార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ. వజ్ర రవి కుమార్ చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు స్వర్గీయ. వజ్ర రవి కుమార్ గురుంచి మాట్లాడుతూ. పార్టీకోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, కార్యకర్తలకు అండగా నిలిచి అందరిని ఆదరించేవాడని, ప్రతి ఒక్కరితో ప్రీతి పాత్రుడుగా మెలిగేవాడని, పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి గెలుపుకోసం కీలక పాత్ర పోషించిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, పరకాల ఏఎంసి ఛైర్మెన్ బండి సారంగ పాణి, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మాదారం పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, పరకాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పొరండ్ల సంతోష్, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, శనిగరపు రజిని నవీన్,మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, ఎకు రాజు, పట్టణ వివిధ వార్డుల బిఆర్ఎస్ అధ్యక్షులు, నాయకులు బొచ్చు వెంకటేష్, బొచ్చు జెమినీ, శనిగరపు శ్రీనివాస్, గూడెల్లి రాజా రమేష్, ఎకు రమేష్, బోట్ల నరేష్, ఎకు రఘపతి, మునిగంటి విష్ణు, ఇంగిలి వీరేష్ రావు, బండి రమేష్, బండి నరేష్,ఎరుకొండ అవినాష్, దాసరి రమేష్, బొచ్చు సాగర్, ఎకు కృష్ణ, దేవు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ యూ ఐ లోకి పోలేపల్లి ప్రశాంత్



**వార్త మిర్రర్ కల్వకుర్తి.**

బీసీ వెల్ఫేర్ సనత్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు, బిసి విద్య హక్కుల సంఘం అధ్యక్షుడు పోలేపల్లి ప్రశాంత్ ఎన్ ఎస్ యు ఐ తీర్థం పుచ్చుకోనున్నారు. త్వరలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ యు ఐ చేరనున్నారు. గత కొన్ని రోజులుగా విద్యార్థుల హక్కుల తరఫున పోరాడిన ఆయన బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్ర కు ఆకర్షితుడై త్వరలో ఎన్ఎస్ యూ ఐ లో చేరనున్నారు. పోలేపల్లి ప్రశాంత్ ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడంతో పాటు గతంలో సనత్ నగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడిగా అధ్యక్షుడిగా , అలాగే బిసి విద్యార్థి హక్కుల సంఘం నాయకుడుగా , ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సెంట్రల్ బోర్డ్ బోర్డ్ మెంబర్ గ పనిచేసిన అనుభవం ఉంది.

## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి







**ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 18**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మండలం పోలేపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ, వైకుంఠ ధామం, అంగన్వాడి కేంద్రంలో మూత్రశాల గదులు, గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన తర్వాత రైతు వేదిక భవనం ప్రారంభించిన అనంతరం పాపర్లబోడు తాండ మరియు మంగలి కుంట తాండ అండర్ డ్రైనేజీ సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి జెడ్పీటిసి అనురాధ పత్యా నాయక్ ఎంపీపీ అనిత విజయ్ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ గిరి యాదవ్ పి ఏ సీ ఎస్ చైర్మన్ గంప వెంకటేష్ వైస్ చైర్మన్ సత్యం రైతు అధ్యక్షులు నిట్ట నారాయణ వీరయ్య పోలేపల్లి ఎంపీటీసీ కుమార్ సర్పంచ్ బాలరామ్ కొత్తకుంట సర్పంచ్ శోభ చందు నాయక్ వార్డు సభ్యులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## క్రైస్తవులకు అండగా కేసీఆర్ సర్కార్ : ఎమ్మెల్యే బేతి కార్పొరేటర్ బన్నాల





**–చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో క్రిస్మస్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి , కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**

**(ఉప్పల్ వార్త మిర్రర్ ):** చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ కానుక ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత గౌరవం ఇవ్వాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదని. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం లో డా బి ఆర్ అంబెడ్కర్ ఆశయాలతో సెక్యులర్ సిద్దాంతాల ప్రకారం సర్వమత సమానత్వంతో సుపరిపాలన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కె సి ఆర్ గారు, వారి నేతృత్వంలో తెలంగాణ క్రైస్తవ సమాజం ఎంతో సంతోషంగా ఉందని కొనియాడారు,ఈ క్రిస్మస్ సందర్భంగా కెసిఆర్ , కేటీఆర్ గారు అయుర్ ఆరోగ్యాలతో ఉండి దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సాధించే విధంగా ఆ యేసు ను ప్రార్థించాలి అని అన్నారు.క్రిస్మస్ సోదర సోదరీమణులకు అడ్వాన్స్ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వి బి నరసింహ, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, ఎం. డి. మహమూద్, బింగి శ్రీనివాస్, అబ్బు భాయ్, అల్లిబిల్లి మహేందర్,ఫోటో బాలు, ఉపేందర్, సుందర్, అశోక్ చారీ, బలెందర్, ఆటో శీను, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ చారి,రమేష్ గౌడ్, రాజమౌళి,యాదగిరి, ఫారుక్,తిరుపతి, అసద్, బాలు, ఇస్మాయిల్, శ్యామ్,శ్రీకాంత్,శివ, లక్ష్మీనారాయణ, సుబేదార్ యాదవ్,మహిళా నాయకులు శేహనాజ్, సరిత, సత్యవతి,కనకతార, అంజలి, విజయ్ లక్ష్మి, చిల్కానగర్ డివిజన్ పాస్టర్లు పీటర్ పాల్, నాగయ్య, దేవదానం,జేమ్స్ రాజ్, బొడ్డు జాన్, క్రిస్టియన్ సోదర సోదరీమణులు , మరియు

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తుల స్వీకరణ



**(వార్త మిర్రర్ )యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో భువనగిరి 18/డిసెంబర్:** భువనగిరి నియోజకవర్గం పోచంపల్లి మండల కేంద్రంలో 120,ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండల కేంద్రంలో 40 రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులకు సంబంధించి దరఖాస్తు చేసుకొనుటకు అర్హత కలిగిన వారు మీసేవ నందు దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 19 నుండి 27 తేదీ వరకు అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేడొక ప్రకటనలో తెలిపారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాల వారు , ఆహార భద్రత కార్డ్ కలిగినవారు , ఇల్లు లేని పేదవారు , గుడిసెలలో నివాసం కలవారు , అద్దెకు ఉన్నవారు , ఆధార్ కార్డ్ కలిగి ఉన్న వారు అర్హులని తెలిపారు. ధరఖాస్తులను సంబందిత నమూనాలో పూర్తి వివరములతో సంబంధిత ధృవ పత్రాలు జతపరచి ఈనెల 27 లోగా మీ సేవలో అర్హులైన అందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆమె ప్రకటనలో తెలిపారు.

## బాలల బంగారు భవిష్యత్ కోసం వారి హక్కులను ప్రతీ ఒక్కరూ కాపాడాలి

**వరంగల్ ఉమ్మడి బ్యూరో డిసెంబర్ 18 వార్త మిర్రర్**

ఆదివారం హనుమకొండ, వరంగల్ కోర్టు ప్రాంగణంలో నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఉజ్వల్ భయన్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్లానింగ్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ హై కోర్ట్ జడ్జ్ నవీన్ రావు జ్యూడిషరీ ప్రోగ్రామ్ కు హాజరు ఐయ్యరు.ఈ సందర్భంగా కైలాష్ సత్యార్థి మాట్లాడుతూ దేశం లో ఉన్న ఇతర కోర్ట్ లును కోర్ట్ లు అన్న ఎటువంటి ఇబ్బంది లేదని, కానీ పిల్లలకోర్ట్ ను మాత్రం న్యాయ దేవాలయాలు గా పిలవాలి అని సూచించారు. వరంగల్ లో పోక్సో యాక్ట్ కేసులు 256 ఉంటే 146 కేసులను పరిష్కారం చేసారని, ఇందులో 40 కేసులకు శిక్ష పడిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా 92.6శాతం పెండింగ్ లో ఉండగా ఇక్కడ కోర్ట్ లో 40 శాతం పరిష్కారించడం అభినందచ తగ్గ విషయం అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు భాగంగా ఇది సాధ్యం ఐయ్యింది అని అన్నారు.చిన్నారుల సంరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయాని అన్నారు.కోవిడ్ సమయం లో చిన్నారుల పై లైంగికదాడులురెట్టింపుఇయ్యాని ఆందోళన వెలుబుచ్చారు.ఈ పరిస్థితి కేవలం మన దేశానికి పరిమితం కాదని , ప్రపంచ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని అన్నారు. చిన్నారుల పై దాడులు అన్నీ మతాలు, అన్నీ ప్రాంతాలలో జరగడం బాధ కరం అన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సమన్వయంగా కృషి చేస్తేనే బాలలపై జరుగుతున్న ప్రమాదాలను నివారించగలమని చెప్పారు. మనసు చలించిపోయేటువంటి సంఘటనలు జరుగుతున్నాయని వాటన్నింటిని రూపుమాపాల్సిన అవసరం ఉన్నట్లు చెప్పారు. బాలలపై అసాంఘిక కార్యక్రమాలు ఎవరికి చెప్పాలో, ఎవరిని ఆశ్రయించాలో అన్న వివషయాలపై పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. బాలల హక్కుల దినోత్సవాలు జరగాలని, వారి హక్కులను కాపాడాలని చెప్పారు.పిల్లలు సున్నితంగా ఉంటారని, వారిపై తల్లిదండ్రులు, సమాజం ప్రభావం గణనీ యంగా ఉంటుందని చెప్పారు.ఇలాంటి కేసులలో నిందితులు క్షమాపణ కోరడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. చిన్నారులకు, వారి కుటుంబ సభ్యులకు తక్షణమే నష్ట పరిహారం తో బాటు భద్రత కు భరోసా కల్పించాలని అన్నారు.బాధితులపై సమాజం చిన్న చూపు తగదని అన్నారు.ముఖ్యం గా బాలికల కు సొంత కుటుంబ సభ్యుల మధ్య నే రక్షణ కొరవడింది అని అన్నారు.తమ పై జరిగిన లైంగిక దాడులు, గురించి ఎవరికీ చెప్పకపోవడం తో ఆ ప్రభావం.బాలికల పై దీర్ఘ కాలం పడుతుంది అని ఆవేదన వెలు బుచ్చారు .తాను చేపట్టిన భారత్ యాత్ర మంచి ఫలితాలు ఇస్తుంది అని అన్నారు.రాష్ట్ర ప్రధాన న్యాయ మూర్తి ఉజ్వల్ భయన్ మాట్లాడుతూ పోక్సో కోర్ట్ లు ఇతర జిల్లా లో కూడా విస్తరించాలని అన్నారు. బాల్య వివాహాలు జరగడానికి కుటుంబ పెద్దల ప్రోత్సాహం వాళ్ల నే జరుగుతున్నాయి అని అన్నారు.ప్రతీ ఒక్కరూ నైతిక ప్రవర్తన అలవార్చుకోవాలి అని అన్నారు.ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ చిన్నారుల భద్రత కు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు.ఈ సమావేశ నికి సభా అధ్యక్షత వహించగా జిల్లా జడ్జి కే. రాధాదేవి, వహించగా, హనుమకొండ, వరంగల్, పోలీస్ కమిషనర్ రంగనాధ్,కలెక్టర్లు, రాజీవ్ గాంధీ హనుమంతు, డా.గోపి, నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీన్య, కూడా ఛైర్మెన్ సంగం రెడ్డి సుంధర్ రాజ్, లా కార్యదర్శి నర్సింగ రావు,జడ్జి కృష్ణ మూర్తి, బార్ కౌన్సిల్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



సోమవారం19
డిసెంబర్ 2022
వార్తా మిర్రర్

## శ్రీలంక ఆర్థిక సంక్షోభం. సైన్యంపై సర్కారు ఉక్కుపాదం..!



పొరుగుదేశం శ్రీలంక ఇంకా ఆర్థిక సంక్షోభంలోనే అల్లాడుతున్నది. సంక్షోభం నుంచి గట్టేందుకు కీలక నిర్ణయం తీసుకున్నది సైన్యంలో 16వేల పోస్టులను తొలగించేందుకు నిర్ణయించింది. వ్యయాన్ని తగ్గించుకోవాలన్న అంతర్జాతీయ ద్రవ్య నిధి ) షరతు తలొగ్గింది. దేశ భద్రతపై ఉన్న ఆందోళనను పక్కనబెట్టి చివరకు రణిల్ విక్రమ సింఘే సైన్యంపై ఉక్కుపాదం మోపింది. సైనికులు స్వచ్ఛందంగా పదవీ విరమణ కోసం కృషి చేయాలని, తద్వారా రక్షణ వ్యయాన్ని తగ్గించవచ్చని విక్రమ సింఘే ఇటీవల ప్రతిపాదించగా.. ఈ పథకం ప్రారంభమైంది.

సైనికులు స్వచ్ఛంద పదవీ విరమణ పొందేందుకు వీలుగా సైన్యం నిబంధనల్లో పలు మార్పులు చేసింది. శ్రీలంక ఆర్మీలో సర్వీస్‌లో ఉన్నప్పుడు సర్వీస్ నుంచి డిశ్చార్జ్ చేయడం చట్టవిరుద్ధం. ఈ క్రమంలో అలాంటి గైర్హాజరీకి చట్టపరమైన గుర్తింపు ఇచ్చేందుకు సాధారణ క్షమాభిక్ష ప్రకటించారు. ఇందులోభాగంగా ఉద్యోగం నుంచి వెళ్లిపోవాలనుకునే వారిని హాజరుకాని వారిని పరిగణించి సర్వీసు నుంచి విడుదల చేస్తారు.

స్వచ్ఛంద పదవీ విరమణకు 16వేలమందికిపైగా దరఖాస్తు

సైన్యంలో గైర్హాజరైన సిబ్బందికి రక్షణ మంత్రిత్వ శాఖ సాధారణ క్షమాభిక్ష ప్రకటించింది. ఇందులో భాగంగా ఈ ఏడాది నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ఏ కారణంతోనైనా విధులకు గైర్హాజరైన సైనికులను సర్వీస్ నుంచి రిలీవ్ చేయనున్నారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న సైనిక సిబ్బందికి సైతం ఈ వెసులుబాటును కల్పించారు. క్షమాభిక్ష పథకం కోసం ఇప్పటివరకు 16,141 మంది సైనికులు దరఖాస్తు చేసుకున్నారని ఆర్మీ అధికార ప్రతినిధి రవి హెరాత్ తెలిపారు. 21 మంది అధికారులు, 15,838 మంది ఇతర ర్యాంక్ సిబ్బంది మెడికల్ అండ్ సెక్యూరిటీ క్లియరెన్స్‌తో రాజీనామాలను పంపారని పేర్కొన్నారు. మరో 179 మంది సిబ్బందికి సెక్యూరిటీ, మెడికల్ క్లియరెన్స్ జారీ చేస్తున్నారన్నారు.

చలిగాలులకు మూగజీవాలు విలవిల..

ఇదిలా ఉండగా.. గత వారం తుఫాను సమయంలో వీచిన చలిగాలుల కారణంగా జంతువులు అస్వస్థతకు గురవగా.. వాటికి సరైన అందడం లేదని ఆరోపణలున్నాయి. దీంతో పెద్ద సంఖ్యలో జంతువులు ప్రాణాలు వదులుతున్నాయని వార్తలు వస్తున్నాయి. దేశంలో మందులు, ఇంధనం కొరత కారణంగా సరైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం.. సరైన వైద్యం అందక డిసెంబర్ 14 వరకు 1,272 జంతువులు మరణించాయి.

ప్రస్తుతం 400కు పైగా జంతువులకు చికిత్స అందిస్తున్నారు. ఉత్తర ప్రావిన్స్‌కు చెందిన జంతు ఆరోగ్య విభాగం డైరెక్టర్ ఎస్ వశిహరన్ ఓ వార్త సంస్థతో మాట్లాడుతూ మందులు ధరలు ఖరీదయ్యాయని, వాటి స్టాక్ సైత తక్కువగా ఉందని తెలిపారు. జంతువుల యజమానులు కొందరు మందులు కొనుగోలు చేసి తీసుకువస్తున్నాన్నారు. మందులు లేకపోవడంతో చాలా జంతువులను రక్షించలేకపోయామని.. అందుబాటులో ఉన్న వాటితో 250 జీవాల ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా శ్రీలంక అంతటా చల్లని గాలులు వీచాయి. దీంతో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి.

## టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరేదీ



టీడీపీ తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని అనంతపురం అర్బన మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక 39వ డివిజనలో డివిజన ఇనచార్జి చేపల హరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. డివిజనలోని ఇంటింటికీ తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలపై ఆరా తీశారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి, వైసీపీ పాలనలో జరుగుతున్న అరాచకాలను ప్రజలకు వివరించారు. ఒక్కచాన్స పేరుతో తమను జగన మోసం చేశాడని, బుద్ధి ఉంటే మరో సారి ఓటు వేయమని పలువురు స్థానికులు మాజీ ఎమ్మెల్యే ఎదుట స్పష్టం చేశారు. అనంతపురం అర్బనలో మీ హయాంలో చేసిన అభివృద్ధి తప్పా, ఇప్పుడు ఏమి చేయడం లేదంటూ చెప్పుకొచ్చారు. లక్ష్మీ నగర్ రోడ్డంతా గుంతలు పడినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళి, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, నారాయణస్వామి, మారుతీకుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్,గుర్రం నాగభూషణం, కూచి హరి, పీఎంలక్ష్మీప్రసాద్, ముక్తియార్, బొమ్మినేని శివ, షణ్ముఖ, కరీం, జమీర్, రాజాబాబు, వడ్డే బాలు, వడ్డే సోము, బోయ శ్రీనివాసులు, విజయశ్రీరెడ్డి, సరళ, వసుంధర, కృష్ణవేణి, గౌసియా, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# బౌద్ధ ధర్మం, బహుజన బాంధవులు!



నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడుగా కొనియాడబడిన ఎన్టిఆర్ కృష్ణుడు, రాముడు పాత్రలలో కనిపించినప్పుడు, ఆ పౌరాణిక మహా పురుషులు ఎన్టి రామారావు లానే ఉండి ఉంటారని జనసామాన్యం విశ్వసించింది. అశేష ప్రజలు ఆయన చిత్ర పటాలను ఆధ్యాత్మిక అమృతంతో అభిషేకించి, పూజించిన సందర్భాలు కోకొల్లలు. ఒక రాజకీయ పార్టీని స్థాపించి, అతి కొద్ది సమయంలోనే అధికారాన్ని కైవసం చేసుకున్న అనితర సాధ్యుడు రామారావు. ఇది దేశ చరిత్రలోనే అపూర్వం. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడి, తెలుగు'వాడి' ప్రశస్తిని దశదిశలా చాటిన అవిస్మరణీయ నాయకుడు.


బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ సభలో 25, నవంబర్ 1949న వెలువరించిన చరిత్రాత్మక ప్రసంగంలో ఐరిష్ దేశభక్తుడు డేనియల్ ఒ కాన్నెల్ను ఉటంకిస్తూ మూడు హెచ్చరికలు చేశారు. అవి: తన ఆత్మగౌరవానికి భంగకరంగా ఏ మనిషీ కృతజ్ఞుడుగా ఉండలేడుబీ తన శీలానికి భంగం కలిగేలా ఏ స్త్రీ కృతజ్ఞురాలుగా ఉండలేదుబీ తన స్వాతంత్ర్యానికి భంగం కలిగేలా, ఏ దేశమూ కృతజ్ఞతగా ఉండలేదు'. తెలుగు ప్రజల ఆత్మ గౌరవ బావుటాను ఎగురవేయడంలో ఎన్టి రామారావు చూపిన ధైర్య సాహసాలు ఆ మాటల స్ఫూర్తిని నిండుగా ప్రతిబింబిస్తున్నాయి. 1980వ దశకం తుది నాళ్లలో కేంద్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో రామారావు ప్రశస్త పాత్ర నిర్వహించారు. హైదరాబాదు నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్ మధ్యలో ప్రపంచంలోనే ఎత్తైన గౌతమ బుద్ధుని ఏకశిలా విగ్రహాన్ని ప్రతిష్ఠించడంలో ఎన్టి రామారావు చూపిన శ్రద్ధాసక్తులు విశేషమైనవి. ఎన్నో అవాంతరాలను అధిగమించి ప్రతిష్ఠించిన ఆ విగ్రహం ఎన్టిఆర్ ఆలోచనా విధానాన్ని ఆవిష్కరించిందనడం సత్య దూరం కాదు. ఆయనను సన్నిహితంగా గమనించిన వారికి ఈ విషయం బాగా అర్థమయింది. సామాజిక న్యాయం అవసరమని, మత సంకుచితత్వం, మూఢవిశ్వాసాలకు తాను వ్యతిరేకమని ఆయన ఎన్నో సందర్భాలలో చెప్పారు. వెనుకబడిన కులాల రాజకీయ అభ్యుదయానికి రామారావు ఇతోధిక ప్రోత్సాహమందించారు. అనేకమంది బీసీ నాయకులను ప్రోత్సహించి ఎంఎల్‌ఏలు, ఎంపీలుగా గెలిపించారు. తన సినిమా జీవితంలో కూడా అణగారిన వర్గాల వారి అభ్యున్నతి గురించి ఆయన విశేషంగా పట్టించుకున్నారు. కుల వివక్ష పట్ల తన వ్యతిరేకతను ప్రతిబింబించే విధంగా సన్నివేశాలు ఎన్నిటినో తన సినిమాలలో సృష్టించారు.సమ ధర్మ భావనను ఎలుగెత్తుతూ బుద్ధుని విగ్రహం హుస్సేన్ సాగర్లో సుస్థిరంగా నిలబడి ఉంది. మన దేశంలో పుష్యమిత్ర శు ంగ కాలం నుంచి ముస్లింల దండయాత్రల దాకా బౌద్ధమతం దాడులు, విధ్వంసాలకు గురయింది. ఇటీవలికాలంలో ఆఫ్ఘానిస్తాన్లో మతఛాందస వాదులు చరిత్రాత్మక బమియాన్ బుద్ధ ప్రతిమను నేలమట్టం చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే విగ్రహ విధ్వంసం ఆలోచనలను అడ్డుకోగలుగుతుందా? బౌద్ధం వెలుగొందుతోంది, వ్యాపిస్తోంది. బుద్ధుని బోధనలో కనీసం ఒక్క అణువునైనా స్వీకరిస్తే సమతా సిద్ధాంతాన్ని ఆచరించగలుగుతామని రుజువయింది.డాక్టర్ అంబేద్కర్ కుల వివక్ష కాటుకు గురైనా మహోన్నతుడుగా ఎదిగిన ఉదాత్తుడు. బాల్య యవ్వనాలలోనే కాదు, భారత రాజ్యాంగాన్ని రచించిన తరువాత కూడా ఆయన వివక్షలకు, విమర్శలకు గురయ్యారు. అయినా బౌద్ధ స్ఫూర్తి పరిఢవిల్లే విధంగా 'ఫ్రెటర్నిటీ' (సౌభ్రాతృత్వం) అనే పదాన్ని రాజ్యాంగ పీఠికలో ఆయన చేర్చారు. రాజ్యాంగ నిర్మాణ సభలో జవహర్ లాల్ నెహ్రు 13, డిసెంబర్ 1946న లక్ష్యాలు, ఉద్దేశాల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇదే రాజ్యాంగ పీఠికగా రూపొందింది. అందులో స్వేచ్ఛ (లిబర్టీ), సమానత్వం (ఈక్వాలిటీ) అనే మాటలు మాత్రమే ఉన్నాయి. అయితే అంబేద్కర్ హృదయానికి దగ్గరైన 'సౌభ్రాతృత్వం' అనే మాట లేదు. ఎన్నో చర్చోపచర్చల తరువాత రాజ్యాంగసభ సభ్యులను మెప్పించి, ఒప్పించి ఫిబ్రవరి 21, 1948న డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా తీర్మానాన్ని అధ్యక్షులవారికి అందించేముందు 'సౌభ్రాతృత్వం' అనే మాటను చేర్చారు.రాజ్యాంగ పీఠికలో స్వేచ్ఛ, సమానత్వంతో పాటు సౌభ్రాతృత్వం అనే మాట కూడా ఉండితీరాలని అంబేద్కర్ భావించారు. సౌభ్రాతృత్వం లేకపోతే స్వేచ్ఛ, సమానత్వం సరిగ్గా మనజాలవని, ఆ భావమే అన్నిటికీ మూలమని ఎన్నో సందర్భాలలో చర్చలు జరిగాయి. ఇంద్ర స్వాహ్నీ వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో మండల్ కమీషన్ సిఫారసులను అమలుజేయడంలో వెనుకబడ్డ తరగతుల వారికి రిజర్వేషన్లు అవసరమనే తీర్పును 'సౌభ్రాతృత్వం' భావన ఆధారంగానే సుప్రీంకోర్టు ఇచ్చింది. అంతేకాకుండా దీని ఆధారంగానే సమసమాజ స్థాపన జరుగుతుందని కూడా పేర్కొన్నది. అదేవిధంగా ఎస్ఆర్ బొమ్మయ్ వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులో సెక్యులరిజాన్ని పటిష్ఠం చేయడానికి ఈ భావన తొలిమెట్టు అని వ్యాఖ్యానించారు. ఈ పదం ఫ్రెంచ్ విప్లవ నినాదాల్లో ఒకటని, దాన్నే అంబేద్కర్ తీసుకున్నారనే విమర్శలు వస్తే ఆనాడు వారు ఉపయోగించిన సందర్భం వేరని, తాను బుద్ధుడు చెప్పిన 'మైత్రి' నుంచి 'సౌభ్రాతృత్వం' అనే భావనను తీసుకున్నానని అంబేద్కర్ స్పష్టం చేశారు.మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బౌద్ధ ధర్మం రాజ్యాంగ రూపంలో పునర్జీవితమయిందనడం సత్యదూరం కాదు. అందుకే అశోకచక్రాన్ని, ఇసుకరాయి మీద చెక్కబడ్డ సింహాల గుర్తులను మన జాతీయ చిహ్నాలుగా స్వీకరించడం జరిగింది. అశోకచక్రం 24 శలాకాలతో నిర్మితమై 24 గంటల కాలాన్ని, గమనాన్ని తెలుపుతుంది. రెపరెపలాడే మన మువ్వన్నెల జెండా మనకు గర్వకారణంగా, స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. అశోక ధర్మచక్రంలో ఉన్న 24 శలాకాలు 24 జీవిత మౌలిక విలువలను బోధిస్తాయి, వాటిని పాఠ్యాంశాలలో చేర్చి పిల్లలకు నేర్పించడం అత్యవసరమనిపిస్తుంది. హిందువులు పండుగ రోజుల్లోనే కాకుండా వారంలో దాదాపు ప్రతిరోజును ఏదో ఒక దేవుని పేరు మీద భక్తి శ్రద్ధలతో గడుపుతారు. ఉపవాసాలూ ఉంటారు. అయితే బుద్ధునికి సంబంధించిన రోజుగా సాధారణంగా ఏ ఒక్క దినాన్ని పాటించరు. హుస్సేన్ సాగర్లో బుద్ధ ప్రతిమ ప్రతిష్ఠాపన ద్వారా ప్రతిరోజూ బుద్ధుని రోజే అనే భావనను ఎన్టి రామారావు కలిగించారు. నీటి మధ్యన ఉన్న బుద్ధ భగవానుని విగ్రహం రాత్రింబవళ్ళు దేదీప్యమానంగా వెలుగుతుంది. రోజూ లక్షలమంది ఆ ప్రతిమను వీక్షిస్తున్నారు. బుద్ధ స్ఫూర్తితోనే అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. ఎన్టి రామారావుకి కూడా బుద్ధుడు స్ఫూర్తి ప్రదాత కాబట్టి ఆయన ప్రభుత్వం తీసుకున్న కొన్ని విధానపరమైన నిర్ణయాలలో బౌద్ధ 'మైత్రి' భావన ప్రతిబింబించింది. నిజానికి ఎన్టిఆర్ తలుచుకుంటే హుస్సేన్ సాగర్లో జిబ్రాల్టర్ రాక్ పైన ఏ విగ్రహాన్ని అయినా ప్రతిష్ఠించగలిగేవారు. బహుశా, ప్రజలు కూడా అంగీకరించేవారు. అయితే గౌతమ బుద్ధుని ఆలోచనా విధానం ఆయనను అత్యధికంగా ప్రభావితం చేసిందనడానికి ఆ ప్రతిమే నిండు నిదర్శనం.

## ఉన్నత విద్యలో మార్పులు: మంత్రి బొత్స



: మారుతున్న కాలానికి అనుగుణంగా ఉన్నత విద్యలో మార్పులు తెస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. విజయనగరం జేఎన్టీయూ–గురజాడ విశ్వవిద్యాలయంలో శనివారం ఆయన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ ఉన్నత విద్య పూర్తి కాగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు జర్మనీ, స్విట్టర్లాండ్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ఇందుకోసం వీసీల బృందాన్ని జర్మనీ, స్విట్టర్లాండ్ దేశాలకు పంపామని, ఒప్పందాలు కూడా కుదిరాయని తెలిపారు.

## మాచర్ల హింసలో బాధితులకు టిడిపి అధినేత చంద్రబాబు ఫోన్



**గుంటూరు**, మాచర్లలో వైసిపి గూండాల చేతిలో దాడికి గురైన టిడిపి నేతలు, కార్యకర్తలను పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదివారం ఫోన్ లో పరామర్శించారు. దాడిలో గాయపడిన, ఆస్తులు నష్టపోయిన పార్టీ నేతలు, వారి కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. ప్రతి ఒక్క బాధితునితో, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. డాడీ ఘటన, పోలీసుల అండతో తమపై, ఇళ్లపై జరిగిన దాడులను బాధితులు వివరించారు. ఇళ్లు, కార్లు ధ్వంసం చేసిన విధానాన్ని వివరించారు. బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు వారికి ధైర్యం చెప్పారు. ఇంట్లో వస్తువులు, కార్లు ధ్వంసం చేసిన కారణంగా నష్టపోయిన కుటుంబాలను పార్టీ ఆదుకుంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు.దాడులతో తీవ్ర ఆవేదనలో ఉన్న బాధిత వర్గంపైనే పోలీసులు అక్రమ కేసులు పెట్టిన విధానాన్ని జిల్లా నేతలు అధినేత కు వివరించారు. 24 మందిపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ ల కింద కేసులు నమోదు చేసినట్లు చంద్రబాబుకు తెలిపారు. కేసుల విషయం కూడా పార్టీ చూసుకుంటుందని,చంద్రబాబు పార్టీ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. కేవలం పార్టీ నేతలను అక్రమ కేసుల నుంచి బయట పడేయటమే కాకుండా కారకులపై చర్యలు తీసుకునే వరకు న్యాయ పోరాటం చేస్తామని చంద్రబాబు వివరించారు. మాచర్ల ఘటన ముమ్మాటికి ప్రభుత్వ హింసే అని, ప్రణాళిక ప్రకారం జరిగిన దాడులకు జిల్లా ఎస్పీ సహకరించారని చంద్రబాబు ఆరోపించారు.